# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 296 | వరంగల్ | ఆదివారం, 30 ఆగస్టు 2026 | పేజీలు : 02




వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన 2






## పార్టీ నేతలతో ఎర్రబెల్లి సమీక్ష

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గంలోని పలు మండలాల్లో పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య నేతలతో మాట్లాడి భవిష్యత్తులో చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. నాయకులకు దిశ నిర్దేశం చేశారు.

### ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ

# వేగవంతం చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్, జనగామ, పాలకుర్తి వాణి :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి ఆయన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుంచి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు గోపీరాం, కిరణ్ ప్రకాష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలకు అకడమిక్ క్యాలెండర్ ఆవిష్కరణ

- విద్యా కార్యక్రమాల అమలుకు మార్గదర్శకాలు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ, పాలకుర్తి వాణి :** తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ రూపొందించిన 2026-27 విద్యా సంవత్సర అకడమిక్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్* మాట్లాడుతూ.. అకడమిక్ క్యాలెండర్‌ను కేవలం తేదీల పట్టికగా కాకుండా పాఠశాల విద్యా ప్రణాళికకు మార్గదర్శకంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అందులో పేర్కొన్న కార్యక్రమాలను నిర్ణీత గడువుల్లో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


పుట్టిన రోజు

శుభాకాంక్షలు



రాష్ట్ర బీఆర్ఎస్ నేత, జిల్లా ముఖ్య నాయకులు, పార్టీ పటిష్టత కోసం
రాత్రనక, పగలనక, ఎండనక వాననక అహర్నిశలు శ్రమిస్తున్న
పేదల పెన్నిధి , పేద ప్రజల ఆశాజ్యోతి, అతి చిన్న వయస్సు లోనే ప్రతి ఒక్కరి
ఆదరాభిమానాలు చొరగొన్న అందరి మనిషి, ఆపదలో ఆదుకునే
ఆపద్బాంధవుడు, యువ నేత, యువతకు ఆదర్శప్రాయులు,
యువకేరటం ఎర్రబెల్లి వినయ్‌కు హృదయ
పూర్వక జన్మదిన శుభాకాంక్షలు..



# వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన

**జనగామ, పాలకుర్తి వాణి :** జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానాలను మార్చుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. శనివారం వరంగల్ జిల్లాలోని ఘనపూర్, జఫర్గడ్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం రైతులలో ప్రత్యక్షంగా మాట్లాడి పంటల నిర్వహణపై పలు కీలక సూచనలు చేసింది. జనగామ జిల్లా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ వి. రమ్య, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, వరంగల్ శాస్తవేత్త డాక్టర్. పి. గోన్యనాయక్, మండల వ్యవసాయ అధికారి శ్రీ. చంద్రన్ కుమార్ లతో కూడిన బృందం వరి, ప్రత్తి, మొక్కజొన్న, వేరుగేనగ, నువ్వులు, కందులు మరియు వివిధ రకాల కూరగాయ పంటలను పరిశీలించి రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సలహాలు అందించారు. పంటలలో ఎక్కువగా కలుపు మొక్కలను, జింక్ లోపాలు కనిపించాయి . ఈ పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి శ్వేత, శ్రీమతి అనిత మరియు చాగల్, రాఘవపూర్, ధీగారం సూరారం గ్రామరైతులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెరలో వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గిడుగు పంతులు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక ప్రధాన కార్యదర్శి దేవసాని ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్, ప్రధాన కార్యదర్శి. దేవసాని ఉపేందర్ మాట్లాడుతూ.. ఆధునిక తెలుగు సాహిత్య వైతాళికుడు, వ్యవహారిక భాషా పితామహుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రపంచానికి మన భాషా వైభవాన్ని చాటి చెప్పిన అని వక్తలు కొనియాడారు.



## మల్లన్న గండి వద్ద మరో యువకుడి మృతి

**పాలకుర్తి వాణి, జనగామ :** మల్లన్న గండిలో వాటర్ ఫాల్స్ దగ్గర యువకుడు మృతి చెందటంతో విషాద ఛాయలు ఏర్పడ్డాయి గత కొద్ది రోజుల క్రితమే ఒక యువకుడు ఇదే ప్రదేశంలో మరణించాడు వారం రోజుల్లో ఇద్దరు మరణించడంతో స్థానికులు భయందోళన చెందుతున్నారు,ఇప్పటికైనా మల్లన్న గండికి వచ్చేవారు జాగ్రత్తలు పాటించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341